RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

ప్రజాగళం

తెలుగు దినపత్రిక

బుధవారం 16 - 09 - 2026

## సొసైటీ నియామకాల్లో మండల అధ్యక్షుల నిర్ణయానికే ప్రాధాన్యం: మహేష్ కుమార్ గౌడ్



4లో

# రాజీవ్ గాంధీ ఆడిటోరియం మరమ్మతులకు 50 లక్షల నిధులు మంజూరు.

## – ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ వెల్లడి.



నిజామాబాద్, సెప్టెంబర్ 15 ( ప్రజాగళం ప్రతినిధి) నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం మరమ్మతులకు రూ. 50 లక్షల నిధులు మంజూరయ్యాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మంగళవారం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నగరంలోని వివిధ డివిజన్లకు చెందిన 46 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 32లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియం మరమ్మతుల కోసం నిధులు అందించాలని ఇదివరకు జిల్లా ఇంచార్జి మంత్రిగా వ్యవహరించిన జూపల్లి కృష్ణారావు ను కోరడం జరిగిందని అన్నారు. ఈ మేరకు మంత్రి జూపల్లి పర్యాటక శాఖ ద్వారా రాజీవ్ గాంధీ ఆడిటోరియం మరమ్మతుల కోసం 50 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. అదేవిధంగా ఆర్మూర్ పట్టణంలో గెస్ట్ హౌస్ మరమ్మతులకు, సిద్ధుల గుట్ట కాటేజీ, అతిథి గృహం నిర్మాణాలకు 50 లక్షలు, భీమ్గల్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం అభివృద్ధికి రూ. 4 కోట్ల చొప్పున జిల్లాకు మొత్తం రూ. 5కోట్ల నిధులు మంజూరు చేశారని షబ్బీర్ అలీ వెల్లడించారు. ఈ నిధుల కోసం తనతో పాటు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కూడా కృషి చేశారని తెలుపుతూ, ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు మహేష్ కుమార్ కు కృతజ్ఞతలు ప్రకటించారు. విలేఖరుల సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి భక్తి శ్రద్ధలతో పూజలు





నిజామాబాద్,సెప్టెంబర్ 15, ప్రజాగళం: వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం (కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి మంగళ వారం అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రసాదం స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొనగా, వేద బ్రాహ్మణులచే సాంప్రదాయ బద్ధంగా పూజాదికాలు జరిపించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. విఘ్నాలు తొలగించే ఆది దేవుడు విఘ్నేశ్వరుని కృపతో అంతటా శాంతి సౌభాగ్యాలు సమకూరాలని అదనపు కలెక్టర్ భుజంగరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# చదువుకున్న పాఠశాలను గుర్తు పెట్టుకుని అభివృద్ధి చేయడం అభినందనీయం

## - ఇన్‌చార్జి మంత్రి సీతక్క

కామారెడ్డి : చదువుకున్న పాఠశాలను గుర్తు పెట్టుకుని అభివృద్ధి చేయడం అభినందనీయ అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. 1971లో షబ్బీర్ అలీ విద్యనభ్యసించారని,పాఠశాల షబ్బీర్ ఆలీ జీవితంలో ఎంతో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నా రు. ఈ పాఠశాల ఒక విద్యాలయం కాదు. ఒక జీవితానికి పునాది వేసిన ప్రదేశం. ఇక్కడి నుంచే బడికి ఏదో ఒక మంచి చేయాల నే తపన ఎప్పటి నుంచో ఉందని తాను ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తనతో కలిసి చదువుకున్న మిత్రులను, ఆ పాఠశాల జ్ఞాపకాలను ఎప్పటికీ షబ్బీర్ అలీ మర్చిపోకుండా పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం ఎంతోఅభినందనీయమని మంత్రి సీతక్కఅన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని. వారు ఉన్నత స్థాయికి ఎదిగి, తమ పాఠశాలకు, తమ సమాజానికి తిరిగి సేవ చేయాలి" అని షబ్బీర్ అలీని ఉద్దేశించి మాట్లాడారు. కామారెడ్డి బాయ్స్ స్కూల్ అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేశారని షబ్బీర్ అలీ ని అభినందించారు. పాత భవనాన్ని తొలగించి ఆధునిక ప్రమాణాలతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నేటి విద్యా ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించాలన్నదే లక్ష్యమన్నారు. ఆధునిక తరగతి గదులు, డిజిటల్ విద్యా సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాలలు, విద్యార్థులకు అవసరమైన ఇతర మౌలిక వసతులతో పాఠశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన చోట తన వంతుగా కూడా సహకరిస్తానని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. చదువు నేర్పిన బడికి మనం రుణపడి ఉంటాం. ఆ రుణాన్ని పూర్తిగా తీర్చలేకపోయినా... మనకు చేతనైనంత మంచి చేయడం ప్రతి పూర్వ విద్యార్థి బాధ్యత" అని ఆయన అన్నారు. – జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ, తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి షబ్బీర్ అలీ చూపుతున్న శ్రద్ధ స్ఫూర్తిదాయకమన్నారు. పాఠశాల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించడమే కాకుండా, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, కామారెడ్డి బాయ్స్ స్కూల్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు. పాత భవనం స్థానంలో ఆధునిక వసతులతో కొత్త భవనం నిర్మాణం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి షబ్బీర్ అలీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి బాయ్స్ స్కూల్‌కు నూతన భవనం నిర్మించడం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, ఆధునిక విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కృషిని అభినందించారు. తాను చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా, అదే పాఠశాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్న షబ్బీర్ అలీపై పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు. జీవితంలో ఎంత ఎదిగినా తనకు విద్యనందించిన పాఠశాలను గుర్తుంచుకుని, భవిష్యత్ తరాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఆలోచన "చదువు ఇచ్చిన బడికి రుణం తీర్చుకోవాలనే గొప్ప మనసుకు నిదర్శనం" అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

## నిజామాబాద్ సిపి ఎదుట లొంగిపోయిన సీపీఐ మావోయిస్టు సీనియర్ అండర్ గ్రౌండ్ క్యాడర్ డివిజన్ కమిటీ సభ్యురాలు.




బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 15: (ప్రజా గళం) మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది.సీపీ ఐ మావోయిస్టు సీనియర్ అండర్ గ్రౌండ్ క్యాడర్ డివిజ న్ కమిటీ సభ్యురాలు పోలీసుల ఎదుట లొంగిపోయిం ది.మావోయిస్టు కమిటీ సభ్యురాలు నక్క సుశీల అలి యాస్ రాణి అలియాస్ లత లలిత రేలా జ్యోతి అలియాస్ మాధవి అలియాస్ శ్వేత నిజా ాబాద్ పోలీసుల సమక్షంలో లొంగిపోయారు.ఈ మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మంగళవారం విలేకరుల సమక్షంలో వివరాలు వెల్లడిం చారు.మావోయిస్ట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యురాలు,డీవీసీ ఛత్తీస్‌ఘడ్ ఏరియా సభ్యురాలైన నక్క సుశీల బోధన్‌లోని శక్కర్ నగర్ కు చెందినది కాగా..ఆమె తండ్రి బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేసేవారు.అక్టోబర్ 2005లో ఆయన గుండెపోటుతో మరణించారు.సుశీల చిన్న ప్పుడే తల్లి కమల అనారోగ్యంతో మృతి చెందింది.

సుశీల 1985లో హైదరాబాద్?లోని నారాయణగూడలో మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశా లలో 10వ తరగతి పూర్తి చేశారు.1985 నుంచి 1987 వరకు,ఇంటర్మీడియట్ అలాగే 1987 నుంచి 1990 వరకు డిగ్రీ విద్యను హైదరాబాద్‌లోని నాంపల్లి ఉ న్నత విద్య వనిత జూనియర్ కాలేజీలో డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు.అనంతరం బీఈడీ కూడా చేశారు. హైదరా బాద్‌లో డిగ్రీ చదువుతున్న సమయంలో ఆమెకు బంధువైన సురేంద్ర ద్వారా దివంగత రామ్మో హన్‌రావు పరిచయమ య్యారు. ఆయన సీపీఐ ఎంఎల్ పీడబ్ల్యూ సిద్ధాంతా లు కలిగి ఉండడంతో సుశీల ఆకర్షితురాలైంది.ఆమె 1990లో నల్గొండ జిల్లా కమిటీ ఏసీఎం అయిన సుంకర రామ్మోహన్ రావును వివాహం చేసుకున్నారు.అనంతరం ఫిబ్రవరి 1992 లో సీపీఐ ఎంఎల్ పీడబ్ల్యులో చేరారు.2001లో నల్లమల అడవిలో జరిగిన ఎదురు కాల్పుల్లో రామ్మోహన్ రావు మర ణించారు.ఆ తర్వాత 2004లో ఆమె ఎస్ సీఎం సామలును వివాహం చేసుకున్నారు.ఛత్తీస్ గడ్ అటవీ ప్రాంతంలో 2006లో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆయన మరణించారు. అయితే తెలంగాణకు చెందిన అజ్ఞాత మావోయిస్టు కార్యకర్తలు అందరూ జనజీవన స్రవంతి లో చేరాలని ప్రభుత్వం చేసిన సూచన మేరకు నక్క సుశీల సైతం జనజీవన స్రవంతిలో కలిసినట్లు సీపీ వెల్లడించారు.6.12.2008న,ఆమె ఛత్తీస్ గఢ్ లోని మాడ్ ప్రాంతంలో,పుల్లాట్ ఎన్కౌంటర్ లో పాల్గొ న్నారు. ఇద్దరు పార్టీ కార్యకర్తలు మరణించగా, మరో ఇద్దరు కార్యకర్తలు గాయపడ్డారు.జనవరి- 2024లో,ఆమె ఛత్తీస్ గఢ్ లోని మాడ్ ప్రాంతంలో, ఎన్కౌంటర్ లో పాల్గొ న్నారు.9 మంది పార్టీ కార్యకర్తలు మరణించారు.సుశీల 1992 లో సీపీఐ ఎంఎల్ పీడబ్ల్యూలో చేరి,2025 వరకు సుమారు 34 సంవత్సరాల పాటు సీపీఐ ఎంఎల్ పీడబ్ల్యూ అలాగే సీపీఐ మావోయిస్టులో పనిచేశారు.ఆమె ఎడమ కాలికి ప్రాణాంతక గాయం కావడంతో,తొడ ఎముక స్థానంలో రాడ్ అమర్చారు. అందువల్ల ఆమె సైనిక విభాగంలో తన పనిని కొనసాగిం చలేకపోయారు.ఆరోగ్య సమస్య లు,తుపాకీ గాయాలు ఉ న్నప్పటికీ,ఆమె మావోయిస్టు సిద్ధాంతం పట్ల ఎంతో నిబద్ధత,అంకితభావంతో ఛత్తీస్ గఢ్ లోని మాడ్లో అండర్ గ్రౌండ్ (యుజి) కేడర్ లో కొనసాగారు అని సిపి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం,డివిజన్ కమిటీ సభ్య రాలు నక్కా సుశీల రాణి అలియాస్ లత అలియాస్ లలిత అలియాస్ రేలా అలియాస్ జ్యోతికి వచ్చే రివార్డు మొత్తం 5 లక్షల రూపాయల (రూ.5,00,000/-) మొత్తాన్ని,ఆమెకు చెక్కు రూపంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అందచేశారు.డివిజన్ కమిటీ సభ్యురా లైన నక్కా సుశీల రాణి అలియాస్ లత అలియాస్ లలిత అలియాస్ రేలా అలియాస్ జ్యోతికి ప్రస్తుతం 25,000 తాత్కాలిక ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది అన్నారు. అంతేకాకుండా,లొంగిపోయిన అజ్ఞాత మావోయిస్టు కేడర్ల కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన పునరావాస విధానానికి అనుగుణంగా, వీరికి అందాల్సిన అన్ని అదనపు ప్రయోజనాలు కూడా లభిస్తాయి అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జనజీ వన స్రవంతిలో కలిసిన మావోయిస్టు కేడర్లందరికి,వారి స్వస్థలంతో సంబంధం లేకుండా,తగిన ఆరోగ్య సంరక్ష ణ అందించుటకు తెలంగాణ ప్రభుత్వం కృత నిశ్చయం లో ఉంది అని,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లుగా,తెలంగాణలో 2024 అలాగే 2026 మధ్య జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు కేడర్లందరికీ ఆరోగ్య కార్డులు ప్రస్తుతం జారీ చేసే ప్రక్రి యలో ఉన్నవి అని,త్వరలో వీరందరికి ఆరోగ్య కార్డు లు అందచేయబడతా యని అన్నారు.పునరావాస విధానం కింద వారికి అందవలసిన అదనపు ప్రయోజ నాలన్నీ వెంటనే అందజేయబ డతాయని,తద్వారా వారు గౌరవంగా,భద్రతతో తమ జీవితాన్ని పునర్నిర్మిం చుకోగలుగుతారని అయన పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బోధన్ ఏసీపీ పి.శ్రీనివాస్,బోధన్ పట్టణ సిఐ వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

## చెరువులో పడి వ్యక్తి గల్లంతు ఆచూకీ తెలిసి రాలేదు

### గన్నారం శివారులో గేదెలను మేపుతుండగా ప్రమాదం

ఇందల్వాయి సెప్టెంబర్. 16 మండల కేంద్రంలోని గన్నారం శివారులో ఓ వ్యక్తి చెరువులో పడి గల్లంతయ్యాడు. మేఘ్యా నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధికి చెందిన కె. మంగ్య రోజువారీగా గన్నారం గ్రామానికి చెందిన గేదెలను తన కుమారుడితో కలిసి మేపేవాడు. రోజువారీ మాదిరిగానే ఈరోజు కూడా తండ్రి, కొడుకులు గేదెలను చెరువుగట్టుకు తోలుకె ళ్లారు. గేదెలు చెరువు మధ్యలోకి వెళ్తుండటంతో వాటిని పక్కకు తోలేందుకు మంగ్య ప్రయత్నిం చాడు. ఈ క్రమంలో కాలుజారి చెరువులో పడిపోయాడు. మంగ్య కుమారుడు వెంటనే నీటిలోకి వెళ్లి తండ్రి చేతులు పట్టుకుని బయటకు లాగేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో చుట్టుపక్కల వారికి కేకలు వేసి సమాచారం అందించాడు. స్థానికులు అక్కడికి చేరుకుని చూడగా మంగ్య నీటిలోకి వెళ్లిపోయినట్లు తెలిపారు. సమా చారం అందుకున్న ఫైర్‌స్టేషన్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసు సిబ్బంది కూడా అక్కడికి చేరుకుని గుమిగూడిన ప్రజలను అదుపు చేశారు. అయితే ఇప్పటివరకు మంగ్య ఆచూకీ లభించలేదు. అధికారులు, సిబ్బంది గాలింపు చర్యలను కొనసాగిస్తున్నారు.

## అక్రమ ఇసుక తరలింపుపై ఇందల్వాయి పోలీసుల కొరడా

### అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

ఇందల్వాయి: ( ప్రజాగళం ) ఇందల్వాయి మండల కేంద్రం పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు చర్యలు చేపట్టారు. తిరుమలపల్లి ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న పలు ట్రాక్టర్లను ఇందల్వాయి పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్థానికంగా కొంతకాలంగా రాత్రింబవళ్లు ఇసుక ట్రాక్టర్ల రాకపోకలు కొనసా గుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక అవసరమనే పేరుతో కొందరు అనుమతులు లేకుండానే ఇసుకను తరలిస్తున్నారని స్థానికులు ఆరోపి స్తున్నారు. అక్రమంగా ఇసుక తరలింపును ప్రశ్నించే వారిపై కొందరు ట్రాక్టర్ నిర్వాహకులు, ఇసుక తరలింపుదారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. తమ వాహనాల ఫొటోలు ఎందుకు తీస్తున్నారని ఎదురు ప్రశ్నించడంతో పాటు, వాహనాలకు బ్రేకులు ఫెయిల్ చేసి ప్రమాదానికి గురిచేస్తామని బెది రిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న ఇందల్వాయి పోలీసులు తిరుమలపల్లి ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేకుండా ఇసుకతో వెళు _న్న ట్రాక్టర్లను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# వీర తెలంగాణ,రైతన్న సాయుధ పోరాటం నైజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడాలి.

### సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ కార్యదర్శి జంబిశెట్టి శంకర్ గౌడ్.ఏరియా కార్యదర్శి వర్గ సభ్యుడు యేశాల గంగాధర్‌లు డిమాండ్.

బోధన్ ప్రతినిధి, సెప్టెంబర్ 15: (ప్రజా గళం) :1944 నుండి 1950 వరకు ఆరు సంవత్సరాలు వీర తెలంగాణ, రైతన్న సాయుధ పోరాటం నైజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడాలని,సిపి ఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ కార్యదర్శి జంబి శెట్టి శంకర్ గౌడ్.ఏరియా కార్యదర్శి వర్గ సభ్యుడు యేశాల గంగాధర్ లు డిమాండ్ చేశారు. బోధన్ పట్ట ణంలోని రైస్ మిల్ అసోసియే షన్ భవనంలో మంగళవారం వీర తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట వారోత్సవాల సదస్సు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వ హించారు. భూమికోసం,భుక్తి కోసం,ఎట్టి చాకిరి విముక్తి కొరకు పోరాటం కొనసాగింది అన్నారు. పుచ్చలపల్లి సుం దరయ్య, ఓంకార్ కృష్ణమూర్తి,మల్లు సరాజ్యం,భీమ్ రెడ్డి, నరసింహారెడ్డి,తరిమెల నాగిరెడ్డి,చాకలి చిట్యాల ఐలమ్మ,దొడ్డి కొమురయ్య, అనేక త్యాగమూర్తుల పోరాట ఫలితంగా 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17న నైజం రాజ్యం భారత దేశంలో కలవడం జరిగింది అని అన్నారు. ఆనాడు తెలంగాణ లో ఎర్రజెండా పార్టీ పది లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది అని, రైతు లసమస్యలు,వ్యవ సాయ కూలీలు,కార్మికుల, సమస్యలపై ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రజాపక్షం నిలవడం జరిగింది అన్నారు.వాటిని స్ఫూర్తి గా తీసుకొని నేడు పనిచేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పైన సిపిఐఎం పార్టీగా ప్రజల ను,రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను అన్ని వర్గాలను ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజా సమస్య ల పరిష్కారాంకై పోరా టం నిర్వహించాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పార్టీ బోధన్ ఏరియా కార్యదర్శి వర్గ సభ్యులు జంగం గంగాధర్. ఏరియా కమిటీ సభ్యులు కుప్రిరియాల బాలయ్య, సుందరి కుమారస్వామి,పార్టీ బోధన్ మండల కమిటీ సభ్యులు ఆసరి లింగం,దండి సాయిలు,నల్ల సాయిలు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు సిర్ప లింగం. ప్రజానాట్యమండలి బోధన్ ఏరియా కార్యదర్శి.కుప్పి య్యాల మోహన్,పార్టీ సభ్యులు కార్యకర్తలు. భాగ్య లక్ష్మి,రాజేశ్వరి,జోగు సాయ



మ్మ,పోశవ్వ,పోశెట్టి,దర్జీ శ్రీనివాస్, రాజేందర్, ఏగొండ, జాడి సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి.

**- ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా ఉపాధ్యక్షురాలు బి.నాగమణి డిమాండ్.**

**-మహి ళలపై జరుగుతున్న సాంఘిక దాడుల గురించి సమాజం మొత్తం కలిసి పోరాడాలి.:నాగమణి పిలుపు.**






బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 15: (ప్రజా గళం) నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా ఉపాధ్యక్షురాలు బి.నాగమణి డిమాండ్ చేశారు. బోధన్ నియోజకవర్గం సాలూర మండలం ఖాజాపూర్ గ్రామంలో మంగళవారం ప్రగతి శీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడు తూ..స్కూల్,కళాశాలల్లో పిల్లలకు బోధించే సిలబస్ లో మార్పు జరగాలి అని సూచించారు.మనం చూసే సిని మాల్లో,మీడియాలో,రాజకీయాల్లో,మనం మాట్లాడే మాటల్లో వీటన్నిటిలో స్త్రీని కేవలం సెక్స్ సింబల్గా చూసే విధానాల్లో ఆలోచనలు మార్పు జరిగినప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు అని స్పష్టం చేశారు.నేడు సమాజం లో మహిళలు ఎక్కడికెళ్లినా వారు పని చేసే స్థలాల్లో లేదా పిల్లలు చదువుకునే స్కూలు,కళాశాలలో ఎక్కడికి వెళ్లినా ఇంటికి క్షేమంగా తిరిగి వచ్చే పరిస్థితులు లేకుం డా పోయాయని, అటువంటి పరిస్థితులు జరగకుండా ప్రభుత్వమే కాకుండా సమాజం మొత్తం కూడాబాధ్యత తీసుకొని మహిళలకు రక్షణ కల్పిం చాల్సినటువంటి అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి, నాగమణి,గంగా,సావిత్రి,సరోజన,అనిత,లలిత,శోభ, భూలక్ష్మి, అనురాధ,లక్ష్మి,సావిత్రి,శంకరమ్మ,సుజాత, అనసూయ, రమా, సునంద, సరోజ,పోషకళ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 17 విమోచన కాదు, ముమ్మాటికి విద్రోహ దినమే.

**అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమి టీ సభ్యులు గుమ్ముల గంగాధర్ పుట్టి నడిపి నాగన్నలు స్పష్టం.**




ఎడపల్లి,సెప్టెంబర్ 15: (ప్రజా గళం)సెప్టెంబరు 17 విమోచన దినం కాదు అని,ముమ్మాటికి విద్రోహ దినమే అని,అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ పుట్టి నడిపి నాగన్నలు స్పష్టం చేశారు.మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. నైజాం నిరంకుశ రాజ్యంలో భూసాములు,దేశ్ ముఖ్లు, జాగిర్దార్లు, నైజాం ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేశారని, వీరు ప్రజల నుంచి ఇష్టం వచ్చినట్లు పన్నులు రూపంలో పీడించి వసూలు చేసేవారని గుర్తు చేశారు.ఈ దోపిడీ అనిచివేతకు వ్యతిరేకంగా కమ్యూని స్టు పార్టీ నాయకత్వంలో తెలంగాణ సాయుధ పోరా టం ఫలితంగా సుమారు 3000 గ్రామాల్లో పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూములను పంచగలిగారని అన్నా రు.నైజం పరిపాలనలో విపరీతంగా వెట్టిచాకిరి ఉండే ది అని,పార్టీ పోరాట ఫలితంగా నిర్మూలించగారాని స్పష్టం చేశారు.ఈ నిజాం పోరాటంలో 5000 మంది అమరుల య్యారు అని,ఈ పోరాటఫలితంగా నైజం వైదొలిగారని,భూస్వామ్య సమాజం నుంచి పెట్టుబడి దారి సమాజంగా మారింది అని పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా ముమ్మాటికి సెప్టెంబర్ 17 విద్రోహ దినంగా పాటించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు.కాషా రవి, సిద్ధపుశెట్టి.శ్రీపతి మల్లేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసా.

# ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



నిజామాబాద్ సెప్టెంబర్ 15 (ప్రజాగళం ప్రతినిధి ) : పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసాను కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్బీ గెస్ట్హౌస్లో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని అన్నారు. ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ మానవతా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, ఆపద సమయంలో వారికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే సీఎంఆర్ఎఫ్ పథకం అనేక కుటుంబాలకు ఉ పశమనం కల్పిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని తెలిపారు.నిజామాబాద్ పట్టణంలోని వివిధ డివిజన్లకు చెందిన 46 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.32 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు షబ్బీర్ అలీ వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయం మరింత చేరువయ్యేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పారదర్శకంగా అమలవుతోందని షబ్బీర్ అలీ అన్నారు. ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, పైరవీలు, అదనపు ఖర్చులకు తావు లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నిజమైన అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని షబ్బీర్ అలీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల లలిత, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణ, జావిద్ అక్రమ్, కరీం, రత్నాకర్, ఫహీం, అరుణ్ ఖాన్, హాఫిజ్ లైక్ ఖాన్, అహ్మద్, నయీమ్ షహరాన్, పాపా ఖాన్, జాఫర్ హుస్సేన్, వహీద్, ముజాహిద్ ఖాన్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, కార్యకర్తలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 83 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్.

**సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ.**




నిజామాబాద్,సెప్టెంబర్ 15,ప్రజాగళం : నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మొత్తం 83 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో ప్రొఫెసర్ 4, అసోసియేట్ ప్రొఫెసర్ 7, అసిస్టెంట్ ప్రొఫెసర్ 51, ట్యూటర్ 15, సివిల్ అసిస్టెంట్ సర్జన్ 6 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు సంబంధించిన దరఖాస్తులను 2026 సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు స్వీకరించనున్నారు.

పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల కార్యాలయంలో అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సెప్టెంబర్ 22న ఉదయం 10.30 గంటలకు ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్ కార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది. పోస్టుల ఎంపిక కోసం సెప్టెంబర్ 23న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఖాళీల వివరాలు, వేతనం, అర్హతలు తదితర పూర్తి సమాచారం కోసం www.gmcnzb.org వెబ్సైట్ను సంప్రదించాలని సూచించారు.

## సొసైటీ నియామకాల్లో మండల అధ్యక్షుల నిర్ణయానికే ప్రాధాన్యం: మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామక ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తి చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. నాంపల్లిలోని గాంధీ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. వీలైనంత త్వరగా వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాలను పూర్తి చేస్తామని చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల ప్రయాణం ఎంతో ఉత్సాహంగా సాగిందని, పార్టీ అధ్యక్ష పదవిని బాధ్యతగా, సంతృప్తిగా నిర్వహించానని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ పార్టీకి బలాన్ని చేకూర్చామని, పార్టీని బూత్ స్థాయి వరకు బలోపేతం చేశామని తెలిపారు. రెండేళ్లలో చిన్నచిన్న ఇబ్బందులు ఎదురైనా వాటిని అవలీలగా అధిగమించి పార్టీని ముందుకు తీసుకెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తన వేవ్‌లెంగ్త్ మ్యాచ్ అయిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేతలు మీనాక్షి నటరాజన్, దీపాదాస్ మున్షీ సహకారంతో పార్టీని నడిపామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తమ లక్ష్యమన్నారు. డీలిమిటేషన్ లేకపోతే తెలంగాణలో 17కి 17 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకునేలా కృషి చేస్తామని చెప్పారు. తెలంగాణలో కుల సర్వే ద్వారా నిజమైన సామాజిక న్యాయం జరిగిందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ ఆశయానికి అనుగుణంగా కుల సర్వేను శాస్త్రీయంగా, సమర్థవంతంగా నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం కుల సర్వే అంశాన్ని తొక్కిపెట్టడం దురదృష్టకరమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దేశవ్యాప్తంగా కుల సర్వేను అమలు చేస్తామని చెప్పారు. ఏఐసీసీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని బూత్ స్థాయి వరకు తీసుకెళ్లామని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో 57 శాతం వరకు బీసీలు విజయం సాధించారని, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించామని చెప్పారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికలో ఏఐసీసీ ఆదేశాల మేరకు కొత్త విధానాన్ని అమలు చేశామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఢిల్లీ నుంచి అబ్జర్వర్లను పంపించి, క్షేత్రస్థాయిలో సమీక్షించిన తర్వాతే డీసీసీ అధ్యక్షులను ప్రకటించామని చెప్పారు. ఎమ్మెల్యే టికెట్ల విషయంలో డీసీసీ అధ్యక్షుల అభిప్రాయం కీలకంగా ఉంటుందని స్పష్టం చేశారు. పీఏసీలో ఎమ్మెల్యే టికెట్‌పై చర్చకు ముందే సంబంధిత డీసీసీ అధ్యక్షుడి అభిప్రాయం తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకునే వారు తప్పనిసరిగా డీసీసీ అధ్యక్షుడిని కలవాలని సూచించారు. నామినేటెడ్ పదవుల భర్తీలోనూ డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలను తీసుకుంటున్నామని చెప్పారు.

## ఎడపల్లిలో స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో
# ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమల పంపిణి.

**పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం, సర్పంచ్, ఎస్ఐలు వెల్లడి.**




ఎడపల్లి,సెప్టెంబర్ 15: (ప్రజా గళం): పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే ప్రతిష్టించా లని, పివోపి తో తయారు చేసిన గణపతి ప్రతిమలను చెరువులో నిమర్జనం చేయడం వలన నీరు కలుషిత మవుతాయని ఎస్ఐ ముత్యాల రమ తెలిపారు. ఎడపల్లి గ్రామంలో స్థానిక ఉద్యోగుల సం ఘం ఆధ్వ ర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 11వ సారి మట్టి వినాయకుల ప్రతిమలను సోమవారం సర్పంచ్ కందగట్ల రాం చందర్, ఎస్ఐ ముత్యాల రమ,సొసైటీ చైర్మన్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోల మల్కారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ల చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..చెరువులో నిర్జనం చేయడం వలన ప్లాస్టర్ ఫ్యారీస్ నీటి లో కరిగిపోదని,కలుషితమైన నీరు పంటలకు రైతులు వాడుతారని,దీనివల్ల పంటలు సక్రమంగా ఎదుగవు, దిగుబడి రాదనీ, దింతో రైతులకు నష్టం వాటిల్లుతుంద ని అన్నారు. మట్టి గణపతులను ప్రతిష్టించాలి,చెరువు లో మట్టి కరిగిపోయి పర్యావ రణం సమతుల్యం ఏర్పడు తుంది అని పేర్కొన్నారు. గణపతి విగ్రహాలు ప్రతిష్టించే ముందు మట్టి గణపతి విగ్రహాల పై దృష్టి సారించాలని,అలాగే విగ్రహాల ఎత్తు పరిమాణం తగ్గించాలని,ఈ విషయం పిల్లలకు పెద్దలు చెప్పాలని ఆమె సూచించారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దెందుకు గ్రామ పంచాయతీ చేసిన తీర్మానం (నిర్ణయం)మంచి ఆలోచన అని, అభినందనీయం అని ఎస్ఐ రమ తెలిపారు. అందరుకూడా ప్లాస్టిక్ వాడకుం డా స్టీల్ ప్లేట్లను వాడు కోవాలన్న నిర్ణయం అభినం దనీయం అని ఆమె అన్నారు. సర్పంచ్ కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ..ఎడపల్లి గ్రామంలో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి యేటా మట్టి వినాయక ప్రతిలను ఉచితంగా పంపిణి చేస్తు న్నారని, ఈసారి కూడా మట్టి వినాయకులను ఉచితం గా పంపిణి చేయడం అభినందనీయమన్నా రు. అలాగే ఎడపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దం దుకు తీర్మానించడం జరిగింది అని అన్నారు. వినాయక మండపాల దగ్గర అన్న ప్రసాదం చేస్తారో అక్కడ ప్లాస్టిక్ ఇస్తారాకులను పూర్తిగా నిషేదించడం జరిగింది అని, తనకు తెలిసిన సమాచారం మేరకు సుమారు 1200 ల స్టీల్ ప్లేట్ లు కొనడం జరిగింది అని అయన తెలిపా రు. ఎడపల్లి గ్రామాన్ని స్టీల్ బంక్ గా ఏర్పాటు చేసి,చిన్న చిన్న శుభ కార్యాలకు గ్రామ పంచాయతీ ద్వారా స్టీల్ ప్లేట్ లు ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నామని వెల్లడించా రు. ఎందుకంటే ప్లాస్టిక్ వలన తీవ్రమైన అనర్దాలు జరు గుతున్నా యని,ప్లాస్టిక్ కవర్లు కరిగిపోకపోవడం వలన భూమి యొక్క సారం తగ్గిపోతున్నద ని, అంతేకాకుండా పంటలు కూడా తగ్గిపోతున్నా యని, వర్షాలు కూడా లేని పరిస్థితి వస్తుందని అన్నారు. కాబట్టి ప్లాస్టిక్ నిషేదిస్తూ గ్రామ పంచాయతీ ద్వారా చర్యలు తీసుకోవడం జరిగింది అని సర్పంచ్ కందగట్ల రాంచందర్ స్పష్టం చేశారు. అలాగే గ్రామంలో ప్రజలు చెత్త ఎక్కడ బడితే అక్కడ వేయవద్దని,రోడ్లపైన,డ్రైనేజిలలో పడవే యకుండా,వార్డులకు వచ్చే గ్రామ పంచా యతీ చెత్త ట్రాక్టర్ లో వేసి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని అయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసుకుం టున్నట్లు సర్పంచ్ కందగట్ల రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోల మల్కారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, స్థానిక ఉద్యోగ సంఘం సభ్యులు కంజర్ సత్యనారాయణ,గంగారెడ్డి,కళ శంకర్, సత్యనారాయణ స్వామి, హన్మండ్లు, గంగామణి,కిషోర్ కుమార్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## చాంద టి నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**అత్యవసర పరిస్థితుల్లో గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాలి.**
**ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించాలని సూచన.**



గణపతి నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా చాంద టి వద్ద నిమజ్జన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగినంత సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆప్యాయతతో ఎస్పీకి గణపతి నిమజ్జన పూజా కార్యక్రమాల అనంతరం ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, రూరల్ ఎస్సై వి. విష్ణువర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే గిరిజనుల సంక్షేమం. అభివృద్ధి.

**- గుర్తుచేసుకుంటూ ఈ నెల 17న ప్రత్యేక కార్యక్రమాలు**
**- నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్మోహన్.**



నిజామాబాద్ రూరల్, సెప్టెంబర్ 15( ప్రజాగళం ) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గిరిజనులు, ఎస్టి , ఎస్సీ వర్గాలకు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి జరిగిందని బాజిరెడ్డి జగన్ తెలిపారు. ఆ కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ ఈ నెల 17వ తేదీన తండాలు, గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్మోహన్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ర్యాలీలు, ప్రత్యేక పూజలు, కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీల ఏర్పాటు, గురుకులాల ద్వారా విద్యా అవకాశాలు, కళ్యాణలక్ష్మి, రైతు బంధు, పోడు భూముల హక్కులకు సంబంధించిన చర్యలు వంటి పలు కార్యక్రమాలు అమలయ్యాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుతం గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించాలని బాజిరెడ్డి జగన్మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఐబిఎస్ఎస్ నాయకులు హరినాయక్ , ఏఐబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు రామావత్ మోహన్ నాయక్ , ధరావత్ గోపాల్ , సంగ్యా నాయక్ , నాయకపోడు సంఘం జిల్లా నాయకులు అన్నం సాయిల్ , అశోక్ ఆకుల , కొండూర్ , సంగ్యా నాయక్ , శివరామ నాయక్ , శంకర్ నాయక్ , పర్శ్యోన్ నాయక్ , బని నాయక్, ఇందల్ నాయక్ , సంతోష్ నాయక్ గారు, గోకుల్ సింగ్ , గౌతం నాయక్ పాల్గొన్నారు.